
# ఆసరసాల

— గౌర్నాయుడు.



**త**ప్పోయిన దెబ్బల్లా... దాదుక్కకే. అందుకే అన్నాను... నాతోటి ఎలిపోరారా అని. ఇల్లు కదిల్తేనా. ఈడికొక్కడికే ఊరుతల్లి... మరెతక్కీ కాదు. ఊరును నమ్ముకోని బతికినోళము... మనల్నెలాగ సూసుకోవాల. ఏప్రెకారంగ ఆదరించుకోవాల... ఊరికొక్కడున్నాడు. నక్కుకైన నాగలికైనా దిక్కు ఆడే గదా అని ఎవుడైనా ఆలోసించినాడా... నక్కు నాగళ్ళు ఒదిలీసినారు ఆటితోటే మనల్నీ దిగేస్పినారు.."

కొడుకు మాటలు వింటూ కొలిమిలో బొగ్గులు వేసి తిత్తిగడి చక్రం తిప్పేడు వీరాచారి. బొగ్గులు చిటపట పేలి నిప్పరవ్వలు తుళ్ళి వెల్లని బొగ్గుల నందుల్లోంచి గాలికి మంటలేచి విచ్చుకుంటున్న 'నిప్పనువ్వు'లా వుంది.

"నా మాటలు నావేగాని ఊ అనడు ఆ అనడు.. గదా... మద్దిని నాకొచ్చింది సిక్కు. ఎలిపోతే అదా ముగ్గిపోయిన పండునీ... కళ్ళుతేరని గుంటడ్నీ ఒగ్గిసి ఎలిపోండని నలుగురూ నవ్వంతారు... అంతారేటి. అంతండ్రు. .. యీడున్నాడంటే ఆసరసాల దాటి అడుగవతల పెట్టనంతాడు. బతుకుపెట్టిందే తల్లి. అక్కడికే ఎల్లాల... అంతేగాని. .. పుట్టిమూరని పట్టుకోని ఏలబడితే...ఔ తాదేటి... ఔనుగానీ ఇంత జరిగినా బుద్ధి లేదేట్రా నాంజకొడుకా. ఎవులేటి సేసినా తలొంచుకోని ఎలిపోదుమంతే ఎవుడో ఒకడు ఏటో ఒకటిసేత్తుంతాడు. కత్తిపీటకి పళ్ళు నలుపా..."

అసహనంగా తండ్రి వేపు చూసేడు నరసింహులు.

వీరాచారి చిన్నగా నవ్వుతూ కొలిమిలోని నక్కు బాగా కాలిందీ లేనిదీ పట్టకారుతో పట్టి తీసి...చూసి, ఎర్రగా కాలిన నక్కును సుత్తితో కొట్టసాగేడు. నక్కు నిప్పరవ్వల్ని విదిలిస్తూ సాగుతూ... ఆకృతి దిద్దుకుంటోంది.

వల్లని అతని ఒంటిమీద వాతలు పెట్టినట్టు నలువుకు తిరిగి చర్మం కమిలిన గుర్తులు.

నెరిసిన జుత్తు. సిగముడి వేసిన తలలోంచి ముఖం ముడుతల మీదుగా గడ్డంలోంచి జారుతున్న చెమట మెడ గోతుల లోంచి గుండె మీదికి జారుతోంది. ఎడమ భుజం మీదుగా నొంటిమీద చెమటకు అతుక్కుపోయిన జందెంపోగును ఒకసారి నీవు మీద సవరించుకొని... నక్కు సాగకొట్టడంలో మునిగిపోయాడేగాని కొడుకు వేపు చూడలేదు వీరాచారి.

"ఔనండీ... ఇంకా నవల్తున్నారేటి.. బైల్దేరడం లేదేటి? తాలేత ట్రిప్పవేన్‌కి ఎల్లకపోతే ఆ సీమ నాయుడొలన సెంటర్ల జనం సెయ్యడమే. మీ అబ్బా కొడుకుల తంతు అప్పడే తెగుతాదేటి... మువ్వేమో మీద 'తిరగలి పాప'... గిర్రూగిర్రూమని తిరుగుతూనె వుంతావు. మీ అయ్యేమో కింద తిరగలి పాప. కదల్లు, మెదల్లు, మద్దిని మమ్మల్ని పిండి ఇసిరినట్ట

# కూలంకథ




యుసిరెత్తారు. అదిగో మా ఆడబొట్టి వుందంతే మరిన్ను. మల్ల మామేదో సుకబడిపోతున్నట్టు... ఆయమ్మే కష్టబడిపోతున్నట్టు. ఏడువు... ఎదటోళ్ళు సిరి ఓర్చుకోలేరు. మీ వార్సీకమే అంత గావాల..." ఎక్కడో ఆరంభించి ఎక్కడికో వెళ్తోంది నర్సింహులు భార్య. కడుగుతున్న గిన్నెలు... తపేలా చప్పుళ్ళతో.

"ఏట్... వావూను పట్టకుంట వుండలేవేటి. ఏరింటి కాపరం ఎట్టేసి సంపాదించిద్దుమని పట్నం లాక్కెలిపోవావు నీ మొగుడ్ని. ఆడు అమాయకుడైపోయి మవ్వు ఆడించినట్టల్ల ఆడతన్నాడు. ఒకలు వచ్చుగుంతే సూడలేప్పోడమేటి. అందుకే అలగుంది వ్వాలకం. అగ్రువ్వ మనిసి... బొగ్రువ్వమామ... అంతరు ఒట్టివేవా..."

తండ్రికి జరిగిన దానికి పరామర్శించ డానికి వచ్చిన వీరాచారి కూతురు... కోడళ్ళ నడుమ అప్రకటిత యుద్ధం ఆరంభమైంది.

నర్సింహులు ఆసరపాలలో చిత్రికి బడ్డీ మీద కూర్చున్నవాడు వున్నట్టుండి లేచేడు. లేచి చిరాకుపడ్డాడు.

అదర మళ్ళి... తగులుకున్నారిద్దరూ సందింపోతుల్లాగ. ఇద్దరికీ సిటం పడదు. సె.సె ప్రేణం బిజారెత్తిం చెస్తంద్రనుకో... ఔనల్రా మీ ఇద్దరికి తగలాలేటి... నోరుముయ్యండి' అని చెల్లెల్ని... భార్యని కసిరేడు.

అలా కసిరి... "ఒరయ్యా... వానడిగిం దానికి అనువులనవు, 'మినువులనవు... బెల్లంకొట్టిన రాయిలాగ పల్లకుంతా వేటి... పద బైలెల్లు... ఇనరాయింగ వుండువుగాని. తమ్ముడు కూడా ఎలిపోవస్తే అడ్డక్కడ ఏ మెకానిక్కు దగ్గిరైనా పెట్టిస్తే ఆరోజు డబ్బులాడు తెచ్చుకోగలడు" అని తండ్రి నేవు చూసేడు.

వీరాచారి కొడుకు నేవు ఒకసారి చూసి... పాలలోకి వస్తున్న కోళ్ళను రాయి విసిరి... 'ష్' అని బయటికి తోలి మళ్ళీ తన పనిలో పడిపోయేడు. వీధిలోని పిల్లల్తో ఏట్లో మునగడానికి పరుగుతీస్తున్న కొడుకును చూసి వెళ్ళి రెక్కపట్టుకుని పిర్రమీద ఒక్కటిచ్చి యీడ్చుకొచ్చేడు కోపంగా నర్సింహులు.

"ఎదవ... వచ్చిమ్నుంచి ములుగుతున్నావు ఏట్ల. జలుబుసేస్సి ముక్కు ఎగజీదుతున్నావు... ఇప్పడికే" అని ఇంట్లోకి నెట్టేడు. తండ్రి మీద చిరాకు కొడుకు మీద చూపించేడు.

ఒక్క నిమిషం ఆగి చిరాకును అణచుకొని అనునయంగా అన్నాడు తండ్రితో.

"ఒరయ్యా... అక్కడికొచ్చి వన్లేకుంట వల్లక ఎలాగుండగలను' అనంతా వేటో. నాతోటి నువ్వూ ఒక తాపీ పట్టుకుంతే ఒవ్వో మనకూడు కుక్కలు తినాలి. అదా పార్తీపురంకి. నర్సింవు రంకి మద్దిని పొలాలన్ని ఇళ్ళ ప్లాట్లే. ఆ ఇళ్ళేటి... ఆ భవంతులేటి... అంతస్థుల మీద అంతస్థులు కట్టెస్తంద్రు. కసింత ఒళ్ళొంచలగానీ. పని దొరకదని బెంగలేదు. ఇక్కడుంతే ఏటుంది? ఇరస్తా... పరస్తా బత్తిం లేదంతే కడువుల కాలు పెట్టుకొని తొంగోవాల తప్ప పలకరించినోడు ఒక్కడుండడు. ఎవుడైనా 'తిన్నావా' అనడిగితే 'ఇగురు కూడు' అని సెప్పక్కర్లేదు. 'అయినా ఇక్కడ సంగతి కొత్తగ అనుకోనడమేల? కూకోని తినేవోళకి గుండెకాయలు, కష్టపడి పనిసేసినోళకి కాళ్ళ ఎనికిలు".

చెప్పాల్సింది చెప్పాడు. అంత అవమానం జరిగితే చీమకుట్టినట్టైనా లేనట్టున్న తండ్రి మీద కోపం అవుకోలేక పోతున్నాడతను.

"బెమ్మంగారో... ఈ మంచం కుసులు దిగ్గొట్టెత్తావేటి? ఓ రైతు మంచం దండెలు ఆసరపాలలో పడేసి కొలిమిలోంచి నిప్పతీసి చుట్ట ముట్టించుకుని చిత్రికి బడ్డీ మీద కూర్చున్నాడు. వచ్చినతన్ని పలకరింపుగా చూసి...

"సంపారి మామా... సుట్ట వుందేటి. మీ వంట పన్వాకు సుట్ట మా కమ్మగుంతాది... అలమండ పన్వాకు అంతారు గానీ... మనకంట అదేటి గొప్పా..." అని సంపారి ఇచ్చిన చుట్ట ముట్టించి...

"యిదా... యీా పనైపోనీ...మంచం బాగుసేసెత్తాను".

వాగలికి పన్నుకట్టడంలో మునిగిపోయేడు వీరాచారి.

తండ్రి సంగతి అంతుపట్టలేదు నరసింహులుకి

"నూడు తాతా... యీడికెంత సెప్పడం. సెప్పిసెప్పి వా నోరు పడిపోయిందనుకో నువ్వైనా సెప్మీ యీడు ఇక్కడుండి ఏటిసెయ్యాలి? 'పదరా నీతోటి వత్తాను' అని ఒక్క మాటనడు. ఇక మాయమ్మ అదున్నాదంతే... అదొక కొర్రు. యీడిని మించిపోద్ది. తమ్ముడున్నాడంతే ఆడేటి సేత్తాడు పాపం గుంటడు... అమ్మా అయ్య ఎక్కడుంతే అక్కడే వుంతానంతాడు. నాను వెలవెలా రెండొందలో... మూడొందలో పంపించాలంతే నీకు తెలీందేటి? 'వూట బత్తిం వుల్ల వెలుగు' అన్నట్టు అక్కడ మనకేటి వెల జీతమా.. ఏదో అలాగ బండీడినుకొత్తన్నాను. ఇప్పుడు ఇక్కడ అక్కడ, రెండిళ్ళు, రెండు పొయ్యిలు. ఎంత కరువు. అదే అందరమొకదగ్గరుంతే అదొకదారి. కాదంతావేటి" అగి తండ్రి నేవు చూసేడు... ఒవ్వకో అన్నట్టు

వీరాచారి వాగలి పని ముగించి మంచం పనిలో పడ్డాడు.

ఎక్కడెక్కడో తిరిగి తిరిగి వచ్చిన కుక్క వీరాచారిని పలకరించినట్టు దగ్గరకొచ్చి లోకాడించి పాలమూలకు చేరింది. అటూ ఇటూ తిరుగుతూ గంతులేస్తున్న పిల్లలు తల్లి దగ్గరికి చేరిపోయేయి.

"ఎల్లే... ఎల్లు... ఎల్లి పిల్లలకి పాలెట్టు. ఆకలికి మలునుకుంతన్నాయి. నువ్వేమ సికార్లు తిరుగుతున్నావు సికార్లు" అని తన కాళ్ళ సందులో తిరుగుతున్న కుక్కపిల్లను తల్లి దగ్గరకు విసిరేడు.

"ఇదా.. యిదీ యీడి తిత్తవ... నువ్వైనా సెప్పదూ!" సంపారితో చెప్పేడు నరసింహులు.

'సెప్పడమంతె ఒరేబావ్... నువ్వనీసినట్టుగ మాను ఎలాగ అనీగలం? ఈ మట్టి మీద వుట్టినోళం... ఈయేటి నీలు తాగినోళం.. సరి పొద్దుగుంకినేళ లోన వున్నట్టున్నాం... యీ సినరాకర్లోన ఊరొదిలి ఎలిపోడమంటే పెనమొప్పదు. మీరైతే గుంటలు... మాకున్న 'ఇది' మీకెలాగుంతాది. మాకాలమంతే... అవొక రోజులు. మరి నీలాగుంతన్నడు.. ఎలాగ తిరిగినోళం. ఏరొచ్చిందంతే పోటీలు పడి ఈతకొట్టుకొనెల్లి కలవ తీసేవోళ్ళం. ఎన్నెల రాతుర్లైతే... సంగిడీలు ఎత్తడం...నుడ్డాటల్తోటి తెల్లార్సి పోలిమి.

ఇక తిండానికొత్తే... అట్టికి తోటి అట్టికిడు గుమ్మడికాయ బొట్లు... ఏమీ కాకుంట తినీపోడ్రా మీ అయ్య. ఆలిల్లు... ఈలిల్లు అన్లేదు మాకు అందరిల్లు ఒకటే తిండికి. ఏసెరుకు మడిలోన పడినా ఏ తేగుడ్డిలోన దిగినా దానంతు సూస్తినామనుకో... ఇప్పుడుగుంటలా.. విందార తిన్లేరు... తిన్నా అరిగించుకోలేదు. ఒకసారయితే.. .. "సంపారి ముసిలోడు యిలా అన్నాడంటే మరిదానికి అంతుండదు. సంపారి మాటల నుండి తప్పించడానికి అన్నట్లు కేకేసింది నరసింహులు భార్య.

"ఔనండీ మీరు అలాగ నుత్తిగొట్టుకోని కూకోండి... మరి ఎల్లక్కర్లేదు. రెండు బారల పొద్దెక్కింది. ఎందింకా బేగి తెమలండి. ఏటికెళ్ళి నీటుపోసుకోని రండి" కొడుకునీ పంపింది. నువ్వూ ఎలా డాడీ తోటి. స్తానం సెయ్యడాకి' అని

వీరాచారి మంచం పని పూర్తిచేసి "సంపారి మామా పక్కులాగ తయారయ్యింది మంచం. నులక పట్టికి రారాదు వేసిద్దుంగానీ" అని పైమీది



గోమాత పాదుగులోంచి పాల ధార జారుతున్నట్లు సోములమ్మ గొంతులోంచిజాలు వారుతోంది పాట. కొత్త అమావాస్య ... నాగళ్ల పూజ

తువ్వాలుతో ముఖం తుడుచుకున్నాడు. తుడుచుకొని మళ్ళీ అన్నాడు. కొడుకు వేపు చూసి.

"ఒరే బావు.. ఈవూరిల నాను సెయ్యని బండి లేదు సెక్కని నాగలి లేదు. కక్కులెయ్యని కొడవలి లేదు. పన్నెయ్యని బొరిగెలేదు. నాను తలుపు ద్వారబందం ఎత్తని ఇల్లు వుందా ఈ వూరిల. ఏ వస్తువును ముట్టుకున్న నా పేరే సెప్తాది. ఇలగనుకున్నప్పుడు. నాకెంత గర్వంగుంతాదో తెలుసునా... బ్రహ్మంగారో అని పలకరించుతాడు యీ సంపారి మామ; ఆచారిగారో అంతాడు పాత ప్రెసిడెంటు తండ్రి. 'దద్దా' అనో, 'బావా' అనో... 'మామా' అనో ఏదో ఒక వరసతోటి పిలుతారు. నాయుళ్ళు... నాయిరాళ్ళు... యీ పిలుపు యివూరు దాటితే యినబడతాదా సెప్మి... అవన్నీ అలగున్నీ... ఉలీ, బాడితే పట్టిన సేతుల్తోటి మరొకటి పట్టుకో... నాలంతే... అదేటో మరి... మనసొప్పదు..."

"కాదన్లేం... గానీ... అనొక రోజులు... అప్పుడు పిలుపే కాదు అప్మానాలు... ప్రేమలు వుండేవి. ఇప్పుడనేవేవి? ప్రేమలు యింకిపోయినా, పిలుపులూ కరువైపోనాయి. సెవిట్ల పోసినోళ్ళేగని నోటిల పోసినోళు ఎవులున్నారిప్పుడు. పొయ్యరు సరికదా... అదిగాదా... పని సేసినారు మర్యాద. మన్నేలాటోడునో యీవూరోళకి తెలీదా! వీరాచారంటే వీరబ్రహ్మంగారే అనీనోలా? అలపింటిని ఆ దేవుడో.. నీ మీద నిందేసని.. ఇంత అంతకానికి ఒడిగట్టుకున్నాడు. ఒక్కడైనా నీ ముక్కుమీద మసీ అన్నాడా? ఇన్నాళ్ళు యిలాగే వుండీదా? ఆ ఎస్సై బావు అళ్ళ ఇంటిపని సేసిన మొగమాటమో... మొగమాటమేటి ఆ బావు దగ్గిట కసింత నమ్మకంగ... మంచితనంగ మెసులు కోబట్టి ఆ మంఛితనం సూసి.. నా మాట మన్నించి నిన్ను ఒగ్గేసినారు గానీ.. నేపోతే... పులి బక్కరడమూ.. అయ్య బతకడమూ.. అగి తండ్రివేపు చూసేడు. తండ్రి వొంటిమీద తేలిన తట్లు చూసేడు.

'పాపబట్టిన పెద బాడితలాగ వుండీనోడు.. పక్కులాగ నీ దరగ... ఎవలకో లొంగీనోడు కాదు. యీ బ్రెమ్మం ఒకడికి వంగడమేంటి... లొంగడమేంటి? అని అలాగే వుండీనోడు. పాత మునసబంతే అందరికీ హడల్... అలపింట మునసబే.. అసర పాలకి వచ్చి ఏ పనైనా పురమాయించీనోడు గాని.. యీడు ఎల్లీనోడుకాదు. అలాటోడు... యిప్పుడు పళ్లు అరిగిపోయిన పెద తంపంలాగ అల్లల్లాడి పోతున్నాడు' అనుకున్నాడు. అతని మనసు తండ్రి పట్ల జాలితో నిండిపోయింది. తండ్రి మూర్ఖత్వానికి కోపమూ వచ్చింది.".

"ఒరయ్యా.. ఊరు వద్దు... ఊరు పనీ వద్దు.. సేసిసేసి సెల్లిపోనావు.. యిక సాల్లే.. నువ్వు వూరికి అక్కర్లేపోతే నీకు ఊరు సంగతేల.. ఇదా సెప్తున్నాను నాకు ఏటి కెల్లి వత్తాను. నువ్వు రడీగుండు. మల్లి ఆ... ఊ అనకు..."

వీధిలోకి వెళ్ళిపోయేడు నర్సింహులు. అతని వెంట పడ్డాడు అతని కొడుకు "నేనూ ఏటికొస్తా డాడీ...." అంటూ.

"నేనెలిప్తోతే యీ రాజ్జి ప్రేటైపోవాల'? అన్నట్టు అసర పాలంతా కలియజూసేడు.

రెండేళ్ళుగా నేతకు నోచుకోని పై కప్పు అక్కడక్కడ గడ్డి గాలి కెగిరి... ఎండిన దేహంలోంచి తేలిన పక్కటెము కల్లా... వెదురు బద్దలు...

ఆ వెదుళ్ళ సందుల్లోంచి ఆకాశం అద్దంలా మెరుస్తోంది.

పాలలో ఓ పక్క తిత్తిగడి చక్రం, కుసులు వదులై తాళ్ళుతెగి యింక తిరగడానికి ఓపిక లేనట్టు ఒక పక్కకు ఒరిగిపోయింది.

పెదబాడితి దెబ్బలు తినీ తినీ... గాట్లు పడీ... పడీ 'దా దుక్క'.. అదెన్నేళ్ళ నుంచో అక్కడే వుంది.

తిత్తిగడి చక్రానికి నెనుకగా ఓ మూల.. నాగలి గొనసలు... మంచం కోళ్లు.. చిత్రికె పట్టాల్సిన కమ్ములు... బండి రేకులు.. చిందరవందరగా పడివున్నాయి. ఉలి, బాడిత, చిత్రికదిమ్మ... కొన్నాళ్ళుగా పానవట్టక బండబారినట్టు ఓ మూల దిగులుగా చూస్తున్నాయి.

తిత్తిగడినీ, దాదుక్కనీ చూసేడు... చూసి 'ఇవీ నాలాగే అయిపోనాయి సుమీ...? అనుకున్నాడు.

పాలలో ఓ మూల పిల్లలకు పాలు కుడుపుతున్న కుక్క ఒక్కసారి గుర్...ర్...మంది. పాలుతాగుతున్న పిల్ల ఒకటి పాదుగు కొరికిందేమో... గుర్... ర్... మని మళ్ళీ అరమోడ్పు కళ్లతో కాళ్ళు బార్ల జాపింది.

'ఎకపింటి అసరాల... ఆరోజులేటి? ఆ వైభోగమేటి?' అనుకుంటూ తిత్తిగడి చక్రం తిప్పతూ బొగ్గులు రాజేస్తూ రాటకి చేరబడ్డాడు... వీరాచారి...

** ** **

"నా గలీ నీకిదే... జోహారు..
మా భాగ్యదేవతా.. జోహారు
రాజ్యాలుల గెలిచినా... రాదునోటికి మెతుకు
నీ కొన ఫీద బతకాలి.. కోటాను కోట్లు..."

గోమాత పాదుగులోంచి పాల ధార జారుతున్నట్టు పాలూరు సోములమ్మ గొంతులోంచి పాట జాలువారుతోంది. కొత్త అమావాస్య.. నాగళ్ళ పూజ అసరపాల మంజూరు మామిడాకులతో పచ్చగా నవ్వుతూ.. పలకరిస్తున్నట్టుంది.

వీరాచారి కొత్త పంచె.. లాల్చీ వేసుకుని.. తువ్వాలు తలకు చుట్టుకుని ఎత్తైన రాతిబండమీద కూర్చున్నాడు. నుదుట కుంకుమ బొట్టు మెరుస్తోంది ఎర్రగా. తలపాగా నిండుగా అక్షింతలు... తలవంచితే పసువు చినుకుల్లా జలజల రాలుతున్నాయి.

పళ్ళేలలో బియ్యం, పసువు, కుంకుమ, పాలుతో కొత్త నాగళ్ళు తెస్తున్నారు పూజ కోసం.

వీరాచారి వీరబ్రహ్మంగారిలాగా మెరిసిపోతున్నాడు. నాగళ్ళపూజ చేస్తూ.

రైతులు తెచ్చిన బియ్యం..గంపల్లో పోస్తోంది వీరాచారి భార్య లక్ష్మమ్మ. నాగళ్ళతో వచ్చీ పోయే రైతులతో పడి వీధి గుమ్మం సందడిగా వుంది.

"సోములప్పా... కొత్తామా. వచ్చిందంటే.. నువ్వుండాల.. నీ 'పాట' వుండాల. నీ పాట లేకపోతే నాగలి పూజే లేదనుకో.. అని... భార్యతో... 'నా మాట నిజం కాదంతావేటి' అన్నాడు వీరాచారి.

"నాను కాపరంకి వచ్చిన నాటినుంచి సూత్తన్నాను. కొత్తమాసకే కాదు... సందెన్న పండుగులోన గురుకుక్ర మీద 'పందికోడి బెదిరించి... పందన గదలిందీ..." అని సోములోడిని పాడితేగదా.. దేవుడు దిగినట్టగ..."

మహాలక్ష్మమ్మ... ఆకు చెక్కలు... పసువు కుంకుమ... దక్షిణ సోములమ్మ చేతిలో పెటటబో దండం పెట్టింది.

సోములమ్మ పసువు కుంకుమ మాత్రం తీసుకొంది.

"బెమ్మంగారో... కొత్తబండి.. ఊరు తిప్పి నెయయిలు పద్దమా..." వచ్చేడు మంతిని ఆదినాయుడు.

"నా ఆలిసిం ఏటి" నేను... బండి తయారుగుంది. ఎడ్లు తోలికిరా..." వీరాచారి తయారుచేసిన కొత్త బండిని చూపించేడు. అప్పటికే

బండిని ముస్తాబు చేసేడు ఆదివాయుడు కొడుకు.
ఆదివాయుడు పోములమ్మను పిలిచేడు...
'అప్పా నీ దీవన గొప్పది. నీ సెయ్యి సల్లనిది. రమ్మ బండెక్కిమీ.. ఒకపారలగ తిప్పికొత్తాను."
వీధిలోని పిల్లలు కిలకిల్లాడుతూ బండి మీదికి ఎగబడ్డారు.
ఇరిడి కర్రతో చేసిన బండివల్లగా మెరుస్తోంది.
నేతిలో ముంచిన గుడ్డతో తుడవడంతో... ఘుమఘుమలాడుతోంది. కొత్త కలప వాసనతో కలిసి.
పూలకొరడా పట్టి... నొగమీద ఆదివాయుడు కూర్చోగానే... ఎద్దు మెడలోని మువ్వలు ఘల్లుమనగా కదిలేయి.
బండి 'పూలరథం'లా సాగింది.
తొంబయ్యేళ్ళ తమ్మయ్య తాత అన్నాడు మెచ్చుకోలుగా...
"ఒరే వీరాడూ.., మండి కృష్ణుడు రథం లాగ.. మా ఘనంగా వుందిరా.."
వీరాచారి మీసం మీద చెయ్యి వేసేడు.
'బండి ఎవులు సేసింది? మనం... మరెలాగుంతాది"
గర్వంగా నవ్వుకున్నాడు.
"తిత్తిగడి సెక్రం ముందల కూకుంతే.. బెమ్మంగారో మవ్వ రాట్నం తిప్పతున్న గాంధీగోర్నాగ వుంతావు సుమీ"
అంటాడు అక్కడే కూర్చున్న రామ్మూర్తినాయుడు వందెం గొర్రెకు గడ్డిమేపుతూ...
"ఆనరపాల సిత్రికి బడ్డీమీద కూకోని తత్వాలు పాడుతుంటే మవ్వు అచ్చ వీరబెమ్మంగార్లాగే అవ్తావు నా కళ్ళకి.. అయితే గెడ్డం పెంచాల..."
గురువు సత్యం యీ మాటంటే వీరాచారి కళ్ళు ఆనందంతో మెరుస్తాయి. నాగళ్ళు, నక్కులు, కొడవళ్ళు, బొరిగెలు.. పారలు.. గునపాలు... సమస్త వ్యవసాయ పనిముట్లు అతనికి సలరిస్తూనే వుంటాయి ప్రతిక్షణం.
'ఈవూరి నేలలోంచి మొలుచుకొచ్చిన ప్రతి వరి వెన్ను వెనకా నా శ్రమ వుంది.. నా చెమట వుంది'
ఇలా అనుకోవడం వీరాచారికి చెప్పలేని ఆనందం.
"ఆచారిగారో... నదెన్న పండుగు తెచ్చుకోమా..."
ఆనరపాలలో నలుగురూ కూర్చున్నప్పుడు ఎవరో గుర్తు చేస్తారు.
ఆనరపాలే ఆ వూరి అసెంబ్లీ హాలు. ఆ వూరికి సంబంధఇంచిన ఎన్నో విషయాలు అక్కడే చర్చకు వస్తాయి.
అక్కడ మొలకెత్తిన ఆలోచనలే ఆ తరువాత నిర్మాణాత్మక ప్రణాళికలుగా రూపొందుతాయి.
ప్రతి రోజూ నిండు కొలువులా వుంటుంది ఆనరపాల.
వీరాచారి నక్కు సాగగొడుతూనో... చిత్రికి పడుతూనో నాగలి చెక్కుతూనో.. కథ చెప్తుంటాడు.
"...అప్పుడు బ్రహ్మంగారు ఆ వూరు యీది గుమ్మం మద్దిలేటి ఎల్తాన్నాడట. ఒక పెద్ద మనిషి.. బెమ్మంగార్నిఆపి.. అగ్గి తెమ్మి సుట్టుకాల్చుకోవాల.. అన్నాడట. .. బెమ్మంగారికి మా బిగ్గిలంగ కోపం వచ్చిందట.. ఐనా ఏటీ అన కుంట... "పోలేరు అగ్గితే..." అని ఆ వూరి దేవతని పిలిచివాడట... అంతే ఊరవతల ఆసిరమ్మ గుడిలోంచి గల్లు గల్లు మని మువ్వల పట్టాలు సవ్వడు సేసుకొని అగ్గి పట్టుకోని వచ్చిందంట ఆ వూరి అమ్మ తల్లి పోలేరమ్మ. అక్కడున్నోళందరూ నిరుగాత్తైపోయి నోళ్ళెల్ల బెటేసివారట. బాబాఓ నా తప్పు కాయాలని ఆ పెద్దమనిషి బెమ్మంగారి కాళ్ళమీద వడిపోవాడట."
ఇలా సాగిపోతుంది కథ.
ఆనరపాల జనంతో నిండిపోతుంది. ఏటికి స్నానాల కెళ్తున్నవారు. పొలాల మండి వచ్చేవారు అక్కడ కొంతసేవు ఆగి వెళ్ళవలసిందే.
"శోత్రం పాడుత్తాను... యివ్వకోగలరా..." అని ఏదో పొడువు కథ చెప్తాడు. అందరూ దాని కోసం తలలు బద్దలు కొట్టుకున్నట్టు ఆలోచనల్లో పడితే... "యింతే వర్రా..." అని విప్పి చెప్తాడు. అది విని కడుపుబ్బ నవ్వుకుని వెళ్ళాల్సిందే.

** ** **


".... యవసాయం సేసివోడికి యివ్వదేటి సుకముంది? ఇన్నాళ్ళూగా..కూలి మనుషుల్ని పెట్టుకోలేము.. సొంతంగా సేసుకోలేము. అదా... పై దేశం మంచి ఆలొచ్చినారు.. మెట్టుభూమికి రేటు పెంచినారని సెంకలు గుద్దినాం గానీ.. ముందుగతి కానుక్కోలేపోవాం. లేబర్ మనకిప్పుడు పలుకుతున్నారేటి.. ఐతేటి... మన పని సేసుకోవడం మానెస్తాము... కాపోడే వుట్టింతరవాత.. బుదర బుక్కి మురద కక్కడమే. నేల బుగ్గి నెత్తికెత్తుకున్నా.. యీయేడు.. ఒక్కగింజ రాల్లేదు. నీకు జీతం గింజలు కొలిసిచ్చవేత పోన్నంతే.. మరేటనుకోవాల..."
ఆనరపాల కొచ్చి వీరాచారితో చెప్తకుని గుండె బరువు దించుకుంటాడో రైతు...
"ఊరు పండితే ఊకకద్దు... పంటలే కపోతే జీతాలేటి? వాలుగేసి ఐదేసి నాగళ్ళున్న ఇళ్ళు యివ్వడు వ్యవసాయమే లేకుంట అయిపోవారంటే. గాచ్చారం.. కాకపోతే మరేటి"
వచ్చిన రైతులతో బాద పచుకుంటాడు వీరాచారి.
తిత్తిగడి చక్రంలాగా కాలం తిరిగిపోయింది.
పాతికేసి, ఏబయ్యేసి ఎకరాల భూములు.. పాలేర్ల తోటి వ్యవసాయం చేసిన రైతులు కొందరు క్రమంగా బండీ బక్కా లేక ఊరొదిరి పట్నాలంట కూలిపనులు చేసుకోడానికి... చిన్న గుమస్తాలుగా కుదరుకోడానికి.. ఎళ్ళిపయే పరిస్థితిని కళ్ళ నీళ్ళతో గమనిస్తున్నాడు వీరాచారి.
కళ్ళం గట్టున కుంచాలతో ధాన్యం కొలిచి ఇచ్చిన నాయుళ్ళు యిప్పుడు కోటా బియ్యం కోసం ఎదురు చూడ్డంతో గుండె కలుక్కుమంటుంది వీరాచారికి.
కొందరు బండీ బక్కా అమ్మేసి.. వున్న భూమిని 'పాలు'కి యిచ్చి కాలక్షేపం చేస్తున్నారు.
కొందరు ఊరికి కొత్తగా వచ్చిన దొరల్తోటి 'జట్టుగట్టి' ట్రాక్టర్ తోటి వ్యవసాయం చేస్తున్నారు.
ఇదంతా వీఆరచారికి మింగుడు పడని వ్యవహారమైపోతుంది.
ఇప్పుడు చెక్కడానికి అన్ని నాగళ్ళు లేవు ఆనరపాలకు... అప్పటి పనిలేదు.
'అయ్యా... పొలలోన పన్లేదు. ఇన్నాళ్ళంటే నాగలికి వుట్టిడు, బంటికి పందుము దాన్నిం కళ్ళం గట్టున కొలిసిచ్చీవోళు నాయురాళ్ళు. ఇప్పుడు కోటా బియ్యం సేటలబోసి సెరుగుతున్నారు. '... తిండాకి తౌడులేపోతే గుర్రాలకి ఒడ పాకా' అన్నట్టుగా.. అలకే లేదు పొములు మామ ఎనకాల ఎత్తను... ఇంటికి బెడ్డలు పేర్చిలవట్టు సున్నం తీసివట్టు... సున్నంయేసివట్టు.. అలాగే కట్టు... పనిలోన కుదిరిపోవచ్చు"
అని ఇళ్ళు కట్టడం పనిలో చేరుపోయేడు పెద్దకొడుకు వర్సింహులు. చిన్న కొడుకు ఊళ్ళోనే ఏడో తరగతి చదువుతున్నాడు. చదవుమానేసి 'రెంచీ' పట్టుకొని ఫోర్‌మెన్ వెనక తిరిగి వాజర్ ఇంసీర్లను రిపేరు చేయడం నేర్చుకున్నాడు.
అప్పుడప్పుడు వచ్చే చిన్న చిన్న పనుల్తో వీరాచారి ఆనరాపాలకు అంటిపెట్టుకుని వుండిపోయేడు.



"కొత్తామానవాడవు నాగళ్ళవూజకి దీవనపాలు (బియ్యం) వుట్లుకొద్ది వచ్చీవి... యివ్వడు కుంచికు రావడం కష్టమైపోతంది. ప్చ్... పిడకలు మునికిపోయి.. తిరగళ్ళు తేలిపోతున్నాయి. నిన్నటి దాకా కొండకెళ్లి సింతవండు తెచ్చి యాపారం సేసుకున్నారు. కానీ పరక సంపాదించుకోని బూవులు కొంతంద్రు.. పెద్ద రైతులు పావరైపోయి పట్నాలకెల్లిపోతుంద్రు... బ్రహ్మంగారు సెప్పింది ఒక్కటి తారాపోనేదు" బాధపడిపోతాడు వీరాచారి.
కడుపు పెరిగి కాళ్లూ చేతులు సన్నబడిపోయిన రోగిష్ఠిలా కనిపిస్తుందిప్పుడు ఊరు వీరాచారి కళ్ళకి.
మార్పుల్ని మననం చేసుకుంటున్న వీరాచారికి వారం క్రితం జరిగిన సంఘటన కళ్ళముందు కదలాడింది.

** ** **

ఓయ్ ఆచారి... ఏడబోయిందు మీ అబ్బాయి... ఇంజను బిగించడానికి వస్తానన్నవాడు.. ఏంది యిట్ల మోసం చేసినాడు. తల తిరుగుతుందా... ఏమన్నావా...! అడిగినప్పుడల్లా పైసలిచ్చినా... నా సొమ్ము తిన్నోడు నా కాళ్ళ దగ్గర పడివుండాల.. అదీగాకుండా మా బోర్ దగ్గరున్న వాటరింజన్ పార్టులు




మాయమైపోతున్నాయి... మీ వోడు కనబడతాలేదు... ఏమనుకోవాల.. అది తేలాల మరి"

పొద్దనడినెత్తికొస్తున్న వేళ

పనిలేని వీరాచారి పట్నంలో వున్న మనవడికి యివ్వాలని బొంగరం చెక్కుకుంటున్నాడు.

శివరాత్రి దాటి వేసవి ఎండ అప్పుడప్పుడే ముదురుతోంది. పాల కన్నాలలోంచి వీపు చుర్రుమనిపించింది ఎండ.. అలాగే ఆ మాటలూ చుర్రుమనిపించేయి వీరాచారికి.

పాలముందు వీధిలో స్కూటరుమీద వున్నాడా మాటలన్న మనిషి.

చివ్వున తలెత్తిచూసేడా వ్యక్తివైపు వీరాచారి... చూసి...

"ఏటంతన్నావు... కసింగ జాగర్తగ మాట్లాడు. నీ అవుసరంకి పనికి పిలిచినావు బాగుంది. మావోడికి దొంగతనం అంటగడితే మర్యాద గుండదు మల్ల. మా యింటా వంటా లేదా పని. ఎవులా పని సేసుంతారో కనిపెట్టి అళ్ళని నీ పొలంలోన గుమ్మిదీసి పోతా.. అంతేగాని మా వోడ మీద లేనిపోని నిందలెయ్యకు మల్ల... అంటే తింతాం.. వేస్తోతే వస్తుంతాం.. అంతేగాని మాయక్కడ అలసించి 'నా మొనకం' నములుండవు.. ఆ.. నీకు ఇష్టం నేపోతే.. పని యివ్వడం మానీ... అంతేగాని తప్పునూపి... ఎగమెడ్డీసి నీ నందంగ సెయ్యకు..." చెప్పేడు ఏసురుగా.

ఈ మాటల్ని ఊహించలేక పోయేడా వ్యక్తి.

"ఓ పూట కుంటే మరో పూటకు లేదు.. పౌరుషానికేం తక్కువ వుండదు నేధవలకి..." గొణుక్కుంటు న్నట్లు అన్న ఆ మాటలు వీరాచారి చెవిని పడ్డాయి.

శివుడు మూడోకన్ను తెరిచినట్టు కళ్ళెర్రజేసేడు...

"ఏట్రా వాదుంకుంతన్నావు.. నాకు యినబడదనుకున్నావేటి. నాని పాము సెవుల్రా.. బాడితి యిసిరానంతే పెడత ఎగిరిపో గల్దు మల్ల.. ఎటుకాపో ఎలి పొచ్చి... యిక్కడ సెలాయించాలని నూత్తన్నావు గావాల.. నీ తాట కాలు... బూటకాలు నా దగ్గర కాదు.. తిన్నగెల్లు... ఏ ఎక్కువ ఎవుడికి కావాల.. కావలసినోళుంటే అళ్ళ దగ్గిట నూపించు..."

ఏసురుగా లేచిన వీరాచారిని ఆపేడు అక్కడే కూర్చున్న నంపారి ముసిలోడు.

ఏమన్న కున్నాడో ఏమో.. కోపంగా ఓ చూపు విసిరి స్కూటర్ స్టార్ట్‌చేసి వెళ్ళాడా వ్యక్తి.

"నంపారి మామా... అంతే మీకు కోపం గానీ.. అడికి మీ నాయుళ్ళిచ్చిన లోకువే.. లేస్తోతే యిలగా... అయినా నాకు బయంలేదు. కంపోలోడ్ని.. ఏక్కడ నొక్కియాలో అక్కడ నొక్కగలను... నటకారుతోటి. ఒళ్ళల్ల ముల్లున్నట్టు గెంతుతున్నాడు. పనస కాయ సెక్కినట్లు సెక్కగల్ను..

"కాము ఎల్లి దూరితేనే గదా సెట్టు మీదికి తయారై పోతాది గొడ్దలి" నాపోయాడు నంపారి ముసిలోడు. మరునటి రోజు అదే సమయానికి పోలీసులొచ్చేరు.

"వీరాచారి ఎవుల్రా..." అనడిగేరు.

నక్కుపాగు కొడుతున్న వీరాచారి ఆశ్చర్యంగా చూసి

'దండాలు బాబ్.. ఏటి కలన..."

"సెలవేట్రా.. పదరా స్టేషన్లో చెప్తాము"

ఓ కానిస్టేబులు వీరాచారిని లేవదీసేడు.

మరో కానిస్టేబుల్ అరసాలలో వెతికి ఓ మూల కర్ర మొక్కలు కెలికి 'ఆయిల్ ఇంజను పార్టులు" కొన్ని తీసేడు.

"అవే.. అలాటివి ఎన్నో ఇంజను పార్టులు... ఎవరికి అమ్మేసాడో" స్కూటర్‌మీద నుండే అన్నాడు నిన్నటి వ్యక్తి.

అనరానలలోకి దూరబోతున్న కుక్క 'గుర్... ర్... ర్' మని ఓసారి స్కూటర్ వ్యక్తివేపు చూసి.. 'భౌ...'మని అరించి వీరాచారి చుట్టూ తిరిగి.. పోలీసుల్ని చూసి "భౌ... భౌ...' మంది.

ఓ పోలీసు లాఠీతో కొట్టేడు.

'కుయ్.... కుయ్' మంటూ పిల్లల దగ్గరకి చేరుకుంది కుక్క.

జరుగుతున్నదేమిటో వీరాచారికి అర్థం కాలేదు.

నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

పుట్టి బుద్దెరిగిన నాటినుంచి రైతుల పనిలో అనరసాలలోనే ముసలై పోయే డతను. ఊళ్ళో అందరూ తనని గౌరవంగా చూసేరు. జీతాలిచ్చిన నాయుళ్ళే అయినా 'బ్రమ్మంగారో" అని పిలిచారే గాని... 'ఒరే' అన్నమాట లేదు.

తన ఇన్నేళ్ళ వయసులో ఖాకీ బట్ట లోళ్ళతో మాట్లాడే పని పడలేదు. మాటలాడట మేమిటి ఎదరబడి నదరుగా చూడ్డమే లేదు. పాత మునసబు తండ్రి నాయరకం సేసిన రోజుల్లోన ఎంత పెద్ద తగువైనా... ఊర్లోనే తెగిపోవాల... అంతేగాని పోలీస్టేషనన్న మాటలేదు. అప్పుడెప్పుడో ఒకసారి 'అడవి కలప అనరసాలకెల్లా గొచ్చింది?" అని ఫారెస్టోలు వచ్చేరు.

"... నీ పెళ్ళానికి పదంరికోలు మంచం సెయ్యడనికి టేకు సెట్లు నికిరని కొస్తావురా..." అని హూంకరించేరు.

పాత మునసబు వచ్చేడు.

మునసబు ముఖం చేసిన ఫారెస్టైలు ముంగి పోతునైపోయి తోక ముడిసేసేరు. అదే ఖాకీ బట్టల తోటి అనుభవం... అంతే...

ఇప్పుడు... ఇదీ...

విషయం ఊరంతా పాకింది.

అనరసాల జనంతో నిండిపోయింది.

వీరాచారి అలాటోడు కాదన్నారు.

ఆ మాట ప్రెసిడెంటు, నియ్యోనో చెప్పా లన్నారు పోలీసులు.

ఆ యిద్దరూ ఇంట్లోనే వున్న లేరనిపించేరు.

స్కూటర్ న్కి మీసం దువ్వుకున్నాడు చాటుగా.

"అవునోయ్ ఆచారి.. ఎంతకి తినకు బత్తం లేకపోయినా యిదేం పని?" అన్నాడొకడు స్కూటర్‌వాలా దగ్గర మెవ్వక్తి.

కొందరన్నారు... "ఆ దొరబాబుకి బతిమాలుకుంటే వదిలేరా" అని.

"ఎందుకు బతిమాల్తాడు..గంటెన్ను ఒంగుతాదేటి? వీరబ్రెమ్మంగారు కదా.. కటకటాలోన కూకొని కాలజ్ఞానం రాస్తాడు."

ఒకడు స్కూటర్ మీద సినిమాకి తీను కెళ్ళిన మొగమాటానికి వంతపాడేడు.

వీరాచారి ఓసారి తల విదిలించేడు. జనాన్ని చూసేడు. చూసి.

"ఈ కంపాలోడికున్న పాటి మానన రకం మీకు లేకపోయింది. ఒరే బాపుల్లారా.. నానెలాటోడ్నో కొత్త నొయిసినేటోళ్ళు మీకు తెలీకపోతే మీ అమ్మ.. బాపుల్ని అడగండి.

ఒరె.. గంటల్లారా.. నాను సేని మంచాల మీద మిమ్మల్ని కన్నార్రా... మీ యమ్మలు. ఒరే నాయన లార్ధా! నందెన్న పండుగులోన మా యింటి గడపలోన మిమ్మల్ని పొర్లించితే యింతోలైనార్రా మీరున.

ఒరే... నాగలికీ... నక్కుకీ వున్న లంకిరా... కంపాలోడికీ.. కాపోడికీ వున్న లంకి. ఈ నాటికి మీరు నాగళ్ళు నొదిలేసి.. కాపోళమన్న నంగతి మరిసిపోయి ఆడికాలు యాడికాలు పట్టుకొని ఒళ్ళొగ్గిసి తిరుగుతన్నారుగానీ.. నాను మాత్రం కంపాలోడినన్న నంగతి మరిచిపోలేక పోతన్నాను. అనరసాలకి అంటుకోని వదలలేక పోతున్నాను.

ఇన్నాళ్ళైతే ఊర్లోన ఎవరికి ఏ ఆవ దొచ్చినా అందరూ కలిసి ఆదుకుం డోలు. మరి మీ కాలమొచ్చింది ఇది గిలగుంది. పోన్నేండి, మా రాజుల్లారా... ఊరును నమ్ముకోని వున్నందుకు మంచి కానుకే యిచ్చినారు."

వీరాచారి యింకా ఆవేశంగా ఏదో చెప్పబోతుంటే.. పక్కనేవున్న టీ కొట్లో టీలు తాగివచ్చిన పోలీసులు వీరాచారిని లాక్కెళ్ళేరు.

నంపారి ముసిలోడు ఏం చేయాలో బోధపడక చూస్తూ నిలబడిపోయేడు.

'ఆ గండడు అడుగుపెట్టాడు.. పట్టేసింది ఊరికి అరిష్టం"

"పొమ్మంది గదా పొమ్మ.. అందరూ ఆడిసుట్టే తిరుగుతారు... మంచీ.. సెడ్డ మరేలది."

"అనాశారం కాపోతే ఆశారి మానుని తీసికెల్లమేంటి.. ఏం గాడుపు కూడ మందోయీ వూరికి..."

ఆడవాళ్ళు అయ్యో అన్నారు., తిట్టేరు, శాపనార్ధాలు పెట్టేరు.

"ఓర్నాయిన నానేమి జేతునో.. నా కొంప కూల్చిసినారు నాయినో..."

భర్తను లాక్కుపోతుంటే భోరున ఏడుస్తూ వచ్చి... దాదుక్కును తన్ను కొని బోర్లాపడిపోయింది. వీరాచారి భార్య లక్ష్మమ్మ ఆ పడిపోవడం బాడితి మీదపడింది. బాడితి మొనే తికి తగిలి గాయమైంది.
ఆసరపాల నెత్తురుతో తడిసింది.
"సంసారన్నా.. మన్నైనా సెప్పవా... మీ బావని యిడిపించవా... నాను నీ అప్పజెల్లిలిలాటి దాన్ని కానీ.. అన్నా.. మన్నేరగవా... అతగాడు ఎలాడోడో... అన్న డెవ్వడే ఆసరపాల కాలిపోతే... మీ రైతుల ఇరువైన ఖలవ ఎంత కాలిపోయిందో... అప్పడైనా ఎవులూ... బ్రహ్మంని ఒకమాట అన్లేదు... సరి కదా.. ఆసరపాల మీరే కదా వేసివారు.
ఆ రోజూ కాటైనాయి.
ఎవుడా ముండగండడు...న. ఇంత అంతకానికి ఒడిగడతాడా... నిజమేదో అబద్దమేదో... యివ్వడు కాకపోతే రేపైనా తెలీదా... ఆ సూర్నారాయ ణమూర్తి... పోలు దాన్నిం ఎండవనీ తూరతన్నాడా.. పాపం వున్నిరి బగవర్ తుడు సూడ్డా..."
ఏడుస్తూ దాదుక్కమీద ఛేరబడిపో యింది.

** ** **

తిత్తిగడి చక్రం ఆగింది.
కొలిమి రాజుకుని రాజుకుని... చివరికి బొగ్గులైవూసి ఎకడో చిన్న నిప్పమాత్రం మిగిల ఇరగులుతోంది.
ఆసరపాల పైకప్పునుండి గాలికి గడ్డి జారి కొలిమిలో పడి... గుఫ్న మంట లేచింది.
వీరాచారి తేరుకుని మంటలో నీళ్ళు చిలకరించి పాలంతా ఓపారి కలియ జూసేడు. ఆ పాలమీద, ఆ వేలమీద మమకారం.. పాలుపొంగులా మనసు పొరల్లొంచి ఉబికివట్టైంది.
వేల మట్టితీసి మదుట బొట్టుగా దిద్దు కోవాలనిపించిందనికి.
తన వొళ్ళు చూసుకున్నాడు.
వొంటిమీద దెబ్బల్ని తడుముకున్నాడు.
'ఎవ్వడో.. ఆదుపశివి.. అడికి వచ్చిట్టు అదుసేసివాడు.. పశివికి ఏటి తెలు స్తాది... పొద్దం తన్న... మనిసేటి సేసాడు... పశివికి మెడల వలువు తాడేసి... పొలానికి ఏరమూస్తాడు. అది గదేనిజం.. మరందుసేత మనరో జులు మనకొత్తాయి.. అట్టు తిరగేసి వట్టే...
ఇక్కడ యిది గిలిగ జరిగిందిని... ఈ ఊరొగ్గిసి ఎలిపోతే మరొక్కాడ మరొ కటి జరగదని ఏటి గేరంటీ..

ఉన్న ఊరు... కన్నతల్లి
ఊరికీ... ఆసరపాలకీ... ఎలాటి లంకి... ఎవుడు యిడదియ్యగలడీ లంకి?
వాగలికీ... భూదేవతకీ... యిడదీసి ఎవులు బతకగలరు: మరి అలపింటిదే కదా... యిది...?
వీరాచారి గుండెలో ఓ ప్రేమతరంగం ఉవ్వెత్తున ఎగిసింది.
తన చేతిమీద తయారైన వాగళ్ళు.. ఓ చోట మేడి, మరోచోట ఏటికర్ర.. మరొ క్కాడ వూజు.. చెల్లాచెదురై రైతులు రాజ్యాలు కోల్పోయిన రాజుల్లా దిగాలు పడిపోతే ఆ వాగళ్ళ వుట్టిల్లు ఆసిర పాల అలాగే దిగజారి తాస్తీనైపోయింది.
అయినా...
ఉలీ బాడితీ తన ఊపిరి.
ఆసరపాలే తనకు అద్దాలమేడ.

"ఇంకా యిలగే వున్నావా... నీ మాట నీదేనన్నమాట... సర్లే... సుకపడ్డానికైనా ప్రేప్తముండాల..." అని విసుక్కున్నాడు నరసింహులు ఏటినుంచి స్నానం చేసి వస్తూనే...
"ఆడముండమంద యింకా గీసులా డుకోనే వున్నారా... మీ కిలగ్గాదు..." కోపంగా ఇంట్లో కెళ్ళాడు నరసిం హులు. లోపల తగువు లాడుతున్న వదినా మరదళ్ళను.. కసురుతూ..
లోపల తగువు సల్లారిది.
నర్సింహులు భార్య ఇరుగు పొరుగు వారికి చెప్పడానికి బయల్దేరింది 'వెళ్ళి స్తానని"
"రాజులొదినీ... సీ తప్పా... ఎల్లొ స్తానుండండి. మామయ్యకి యిలగ య్యిందని తెలిసి తలుపైన సర్గిగ్గా ఏసుకోకుంట ఎలిపొచ్చినాం. ఆదా... మామయ్యని రమ్మంతన్నాం.. రానం తన్నాడు. ఉంది గదా కూతురు.. ఏటి సెప్పిందేటో మరి.. అయినా... వస్తే సుకంగుంతారు.. ఆ తరవాత ఆళిష్టం.. వుండమన్నోళే పడతారు బాధ. మాకేల.
అదమ్మ.. వచ్చిన్నుండి... ఒకలాగే తినే స్తంది. పండుక్కి ఆయమ్మికి పట్టుసీర కొనీలేదు మేము. నాదో రెండు సీలు తీసుకున్నాను.... అదీ.. దాని అర్ర... సర్లే... ఎవ్వదూ వున్ననే...
అక్కడ ఎలాలగుందో ఏటో.. ఇలా టప్పడే కసింత జాగ్రత్త పడాల... మన కేటి మళ్ళా... మావ్వాలా"
దానికి రాజులు చెప్తోంది.
"ఆ... మళ్ళా మావ్వాలున్నాయను కున్నోళ్ళకి మాత్రం ఏటి మిగిలిపో తుంది. సూత్తన్నావు గవాల మన్ను...

మసేనను.. ఎకరాలుండీ మన్నుగ మదువులు పెట్టినోళదే ఎవసాయం.
మీ అన్నకి అక్కడ ఏదైనా పమంటే సూడమంతూ నరసింలన్నకి.. మామూ ఎలిపొత్తాంగానీ.."
వీరాచారికి చివుక్కుమంది మనను.
"కాపోడు కాళ్ళిదునుకోని ఊరొదిలి ఎలిపోతే వాలాటి కులవుర్తిని నమ్ము కున్నోళ్ళ మాటేటి? ఏం కరమ్మొచ్చిం దిరా నాయినా. వీరబ్రహ్మేంద్రస్వామి... ఎంత ముందు సూవుతోటి సెప్పా వయ్యా."
అని చేతులెత్తి దండం పెట్టేడు.
ఇంట్లో... మనవడితో లక్ష్మమ్మ కబుర్లు చేస్తోంది.
ఆసరపా మూల తల్లి పొదుగు కుమ్ముతూ. పాలు తాగుతున్న 'కూనలు' ఒకదాన్నొకటి కుమ్ము కుంటూ... 'కుయ్.. కుయ్..." మంటున్నాయి.
పాలు అందించినట్టులేదు వాటికి, అయినా ఎండిన పొదుగునుంచి మూతులు తీయకుండా చీకుతూనే వున్నాయి. ఆ కుక్క పిల్లలు వేసే ఊచన్తూ కూర్చున్నాడు వీరాచారి.
ఎప్పుడూ కనిపించే దృశ్యమే అయినా అపురూపమైన దృశ్యంలాగా చూస్తు న్నాడు. అతని మనసులో ఆలోచనలు కుక్కపిల్లల్లాగే... కుమ్ములాడుకొంటు న్నాయి.
ఇంట్లో చూసేడు...
గడపలో లక్ష్మమ్మ.. మనవడిని ఒడిలో కూర్చోపెట్టుకొని చెప్తున్న కబుర్లు పాట ల్లోకి దిగేయి.
మనవడు పాడే ఇంగ్లీష్‌పాట అర్థం కాక పోయినా మనవడు గొంతులోంచి ముద్దు ముద్దుగాగా వచ్చి ఆ పాటలకి మురిసిపోతూ అంది... లక్ష్మమ్మ..
"నానొకపాట సెప్తాను.. పాడతావా. తెలుగుపాట"
'తెలుగు పాటా... ఊ...' అన్నాడు.
కొంత అయిష్టంగానే మనవడు...
లక్ష్మమ్మ పాట ఎత్తుకుంది.
"నాగలీ నీకిదే జోహారు.
మా భాగ్యదేవతా జోహారు
రాజ్యాలు గెలిచినా రాదునోటకి మెతుకు
నీ కొనమీద బతకాలి కోటాను కోట్లు"
నర్సరీ రైమ్స్‌కు అలవాటుపడ్డ పిల్లాడు తెలుగు పాటకు నోరు తిరగక మెల మెల్లగా నానమ్మతో గొంతు కలుపుతు న్నాడు.


రూ. 2,50,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరోహోండా మోటార్ సైకిల్ (లేదా)
ఛేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్టవాచ్.
పై ఉదాహరణలో వలె 9 గడులను ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై గీయండి. 6 నుండి 14 వరకు గల అంకెలను వాడుతూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 30 రావాలి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే వాడాలి. ఆర్డినరీ మెయిల్ ద్వారా మీ ఎంట్రీలను ఇన్‌లాండ్ / ఎన్వెలప్‌పై వ్రాసి 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ రిస్ట్ వాచ్ గోల్డెన్‌చైన్ బహూకరించబడును.

MUSIC BANCK (AJSV)
POST BOX No: 9324, DELHI-110 031